# సకల జనుల సర్కార్ బీఆర్ఎస్..

**• విప్ గాంధీ గాంధీకి మద్దతు ప్రకటించిన గ్రేటర్ ఎరుకుల సంఘం**

మియాపూర్, నవంబర్ 27 : కుల మత ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరి సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ నేతృత్వంలోని తమ బీఆర్ఎస్ సర్కారు పాటు పడిందని విప్ అరెకపూడి గాంధీ అన్నారు. కులాల కుంపట్లు, మతాల కొట్లాటలు లేకుండా సకల జనుల సర్కార్‌గా ప్రజలలో చెరగని ముద్ర వేసిందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీకి గ్రేటర్‌తో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎరుకల సంఘం తమ పూర్తి మద్దతును తెలిపింది. ఈ మేరకు సోమవారం గాంధీని ఆయన నివాసంలో కలిసిన సంఘం గ్రేటర్ అధ్యక్ష కార్యదర్శులు రస్థాపురం సత్యనారాయణ, బిజిలీ ఎల్లేశ్‌లు తమ సంఘం ఏకగ్రీవ తీర్మానం ప్రతులను అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు రవికుమార్, పోచయ్య , వెంకటేశ్, నర్సింహ, రాణెమ్మ, విశ్వనాథ్, నర్సింగరావు, అనీల్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. తమ సంఘం సాధికారత కోసం రూ. 60 కోట్ల నిధులు,ఒక ఎమ్మెల్సీని సైతం ఇచ్చి తమను బీఆర్ఎస్ గుర్తించిందని సంఘం నేతలు సంతోషం వ్యక్తం చేశారు.



విప్ గాంధీతో గ్రేటర్, శేరిలింగంపల్లి ఎరుకల సంఘం ప్రతినిధులు

**• గాంధీని అఖండ మెజార్టీతో గెలిపించుకుంటాం...**

మాదాపూర్, నవంబర్ 27: రాబోయే ఎన్నికల్లో మా పూర్తి స్థాయి మద్దతు శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీకేనని మాదాపూర్, హఫీజ్‌పేట్ డివిజన్‌లోని పలు కాలనీలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్, ప్రజయ్ అపార్ట్‌మెంట్స్, మహేంద్ర అశ్విత అపార్ట్‌మెంట్స్, శిల్పాపార్క్ వాసులతో పాటు హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మై హోం జ్యువెల్స్, సాయిరాం టవర్స్, భాను టౌన్ షిప్ అపార్ట్‌మెంట్స్‌కు చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు సోమవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ విచ్చేసి ప్రసంగించారు. ఇందులో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీకి పూర్తి మద్దతు ఇస్తూ అన్ని విధాల అండగా నిలుస్తామని మాదాపూర్ డివిజన్‌లోని పలు కాలనీలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీని మరోసారి అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీ మాట్లాడుతూ.. మాదాపూర్ డివిజన్‌ను అన్ని విధాల అభివృద్ధి చేయడం జరిగిందని, మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లయితే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరెకపూడి గాంధీ

# బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీని ఆశీర్వదించండి..

మియాపూర్, నవంబర్ 27 : ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీని ఓటర్లంతా నిండు మనసుతో ఆశీర్వదించాలని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా అహర్నిషలు కృషి చేస్తున్న ఆయన గెలుపుతోనే నియోజకవర్గం మరింత అభివృద్ధికి నోచుకుంటుందన్నారు. గాంధీకి మద్దతుగా డివిజన్ పరిధిలోని న్యూ కాలనీలో కార్పొరేటర్ శ్రీకాంత్ సోమవారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. హైదర్‌నగర్ డివిజన్‌లో నియోజకవర్గ ఇంఛార్జి కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు ఇంటింటి ప్రచారం చేసారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కొనసాగింపుకు గాంధీని గెలిపించాలని కోరారు. ఆల్విన్ కాలనీ డివిజన్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేశారు. డివిజన్‌ను మరింత అభివృద్ధి పరుచుకునేందుకు గాంధీనే గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీలతో కలిసి కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ భారీ ర్యాలీ నిర్వహించారు.



ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ప్రచారంలో ఎమ్మెల్యే గాంధీ కూతురు ప్రణీతతో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్

**అభివృద్ధిని చూసి ఓటెయ్యండి..**

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ సోమవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నలగండ్ల గ్రామంలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ప్రచారం నిర్వహించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా ముచ్చటగా మూడోసారి అరెకపూడి గాంధీని గెలిపించి బీఆర్ఎస్ సత్తా చాటాలని విన్నవించారు. గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, మహిళ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**భారీ మెజార్టీతో గులాబీ జెండాను ఎగరేద్దాం..**

కొండాపూర్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ శేరిలింగంపల్లి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి గులాబి జెండాను ఎగరేద్దామని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి అన్నారు. సోమవారం ఆమె అరెకపూడి గాంధీకి మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి ..**

బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు తీస్తున్నదని కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా కొండాపూర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.



మియాపూర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



కొండాపూర్‌లో ప్రచారంలో కార్పొరేటర్ హమీద్ పటేల్



హైదర్‌నగర్ డివిజన్‌లో ఇన్‌చార్జి కంచర్ల చంద్రశేఖర్ రెడ్డితో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు ప్రచారం



నలగండ్ల గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా



చందానగర్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ మంజులరెడ్డి

## భవానీ శంకరుడికి మహారుద్రాభిషేకం

కొండాపూర్, నవంబర్ 27 : చందానగర్‌లోని విశాఖ శ్రీ శారదా పీఠ పాలిత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ సముదాయంలో సోమవారం కార్తీక పౌర్ణమి పూజలు వైభవంగా జరిగాయి. పూజల్లో భాగంగా దేవాలయంలో కొలువుతీరిన భవానీశంకర స్వామికి ఉదయం 4 గంటల నుంచే ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. నమక చమక సహిత మహాన్యాస పూర్వక ఏకాదశ మహా రుద్రాభిషేకాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్తీక మాస దీపాలను భక్తి శ్రద్ధలతో వెలిగించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం హారతి, తీర్థ ప్రసాదములను అందజేశారు.



మహా రుద్రాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

## చిరుధాన్యాలు ఆరోగ్యానికి మేలు




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రముఖులు

మాదాపూర్, నవంబర్ 27: చిరుధాన్యాలను ప్రపంచ వ్యాప్తంగా చేరువ చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎఫ్ఎఓ రిప్రెసెంటెటివ్ ఇన్ ఇండియా తకయుకి హగివార అన్నారు. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో సోమవారం ఇంటర్నేషనల్ న్యూట్రీ సీరియల్ కన్వెన్షన్ (ఐఎన్‌సిసి) 5.0లో న్యూట్రీ హబ్, ఐసీఎంఆర్, ఐఐఎంఆర్ సీఈఓ బి. దయాకర్‌రావు, ఐఐఎంఆర్ డైరెక్టర్ సి. తారా సత్యవతి, సీడ్స్. ఐసీఏఆర్ ఏడీజీ డికె యాదవతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మిల్లెట్స్ చిన్న, పెద్ద వయసుల వారి ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తుందని అన్నారు. మిల్లెట్స్ ప్రాముఖ్యతను ప్రతి ఒకరు తెలుసుకోవాలని, మిల్లెట్స్‌పై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. చిరుధాన్యాలను తక్కువ విస్తీర్ణంలో సాగు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. 2023 సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, దేశ వ్యాప్తంగా చిరుధాన్యాలను అధిక మొత్తంలో పండించి ఇతర దేశాలకు సైతం అందింగలిగేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. మిల్లెట్స్ ఉత్పత్తులపై మరిన్ని పరిశోధనలు జరుగుతున్నాయని, ఇప్పటికే 100కు పైగా ఉత్పత్తులు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. మిల్లెట్స్ ఉత్పాదకతను పెంచినట్లయితే అటు రైతులకు ఇటు ఉపాధిని అందించినవారమవుతామన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న పలు సంస్థలకు అవార్డులను ప్రదానం చేయడం జరిగింది. ఈ నెల 28వ తేదీ వరకు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో 50కి పైగా పలు రకాల మిల్లెట్స్‌కు సంబంధిత స్టాల్స్‌లను ప్రదర్శించారు.

## పట్టుదల, క్రమశిక్షణతో లక్ష్యం సాధ్యం

కొండాపూర్, నవంబర్ 27 : విద్యార్థి దశలో అలవర్చుకున్న క్రమశిక్షణతో జీవితంలో ఎదురయ్యే క్లిష్ట సవాళ్లను అధిగమించి విజయం సాధించవచ్చని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురెపల్లి నంద అన్నారు. సోమవారం మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించిన అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ కళాశాల స్నాతకోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణతో కలిసి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కామర్స్ గురు, అవినాశ్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ అవినాశ్ బ్రహ్మదేవర, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హఫీజ్‌పేట్‌లో ఇంటింటి ప్రచారం చేస్తూ.. బీఆర్ఎస్ కరపత్రాలను అందిస్తున్న హఫీజ్‌పేట్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, డివిజన్ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్ గౌడ్
– మాదాపూర్, నవంబర్ 27